డెవలప్‌మెంట్ వాచ్

అద్దంలా రహదారులు



40వ వార్డులోని పాత శివాలయం వద్ద రూ. 39 లక్షలతో నిర్మించిన రోడ్డు



రూ. 38 లక్షలతో నిర్మించిన గోపాలపట్నం బంక్ జంక్షన్



రూ.6.5 కోట్లతో మర్రిపాలెం వుడాలే అవుట్ లో వేసిన రహదారి



59వ వార్డు శాంతిగిరికాలనీలో రూ.16 లక్షలతో వేసిన సీసీ రోడ్డు



40వ వార్డులో రూ.18 లక్షలతో నిర్మించిన రహదారి

పశ్చిమ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక రహదారులు మెరుగుపడ్డాయి. ప్రధాన రహదారులతో పాటు సర్వీసు రోడ్లు కళకళలాడుతున్నాయి. వైఎస్సార్‌సీపీ సమన్వయకర్తగా ఆదారి ఆనంద్‌కుమార్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అన్ని వార్డుల్లో రహదారులు మెరుగుపరిచారు. జీవీఎంసీ నుంచి అధికనిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశారు.

–గోపాలపట్నం/మల్కాపురం/సింథియా

పశ్చిమలో టీడీపీకి ఎదురుదెబ్బ

- వైఎస్సార్‌సీపీలో చేరిన టీఎన్‌టీయూసీ నేత అప్పలరాజు
- ఎవర్నీ ఎదగనివ్వని టీడీపీ ఎమ్మెల్యే గణబాబు
- కొద్ది రోజుల్లో వైఎస్సార్‌సీపీలో భారీగా చేరికలు
- పార్టీలోకి ఆహ్వానించిన ఆడారి ఆనంద్‌కుమార్



దేవర అప్పలరాజుకు వైఎస్సార్‌సీపీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఆడారి ఆనంద్‌కుమార్

మల్కాపురం : పశ్చిమ నియోజకవర్గంలో టీడీపీకి గట్టి షాక్ తగిలింది. ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణబాబు ప్రవర్తనతో విసిగిపోయిన నేతలు వైఎస్సార్ సీపీ గూటికి చేరుకుంటున్నారు. తాజాగా పశ్చిమ నియోజకవర్గ టీఎన్‌టీయూసీ నాయకుడు దేవర అప్పలరాజు వైఎస్సార్‌సీపీలో చేరారు. వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. 27 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీలో వివిధ స్థాయిల్లో పదవులు నిర్వహించి, పార్టీ ఎదుగుదల కోసం కష్టపడి పనిచేసినా విలువ లేకుండా పోయిందని అప్పలరాజు పేర్కొన్నారు. అందుకే వైఎస్సార్‌సీపీలోకి చేరినట్టు తెలిపారు. ట్రేడ్ యూనియన్ నేతగా కార్మికుల పక్షాన వివిధ అంశాలపై పోరాడుతుంటే ఎమ్మెల్యే గణబాబు ప్రతి విషయంలో అడ్డుపడుతూ ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. సౌమ్యుడు, సేవ చేసే గుణమున్న వైఎస్సార్ సీపీ నేత ఆడారి ఆనంద్‌కుమార్‌కు మద్దతుగా నిలవాలని, ఆయన విజయానికి కృషి చేయాలని పార్టీలో చేరినట్టు చెప్పారు. తనతో పాటు మరికొంతమంది నాయకులు, కార్యకర్తలు త్వరలోనే వైఎస్సార్‌సీపీలో చేరనున్నారని అన్నారు. పశ్చిమ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ పార్టీని నమ్ముకుని వచ్చిన ప్రతి ఒక్కర్నీ ఆదరించి సముచిత స్థానం కల్పించే బాధ్యత తాను తీసుకుంటానని, అందరూ ఐక్యంగా పనిచేసి పశ్చిమ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేద్దామని పిలుపునిచ్చారు.

‘కాపు’ కాసి మరీ గణబాబు మోసం

- కేవలం కాపు సామాజిక వర్గ ఆత్మీయ సమావేశం అని ఆహ్వానం
- అక్కడున్నవాళ్లంతా టీడీపీ నేతలే
- గణబాబు ఆధ్వర్యంలో సమావేశం
- కాపు సామాజిక వర్గ సమావేశం పేరుతో మోసం చేయడంపై ఆగ్రహం
- ఓటమి భయంతోనే టీడీపీ చీప్‌ట్రిక్స్ అంటూ గుండపు నాగేశ్వరరావు ఫైర్

సింథియా : మాయ మాటలు చెప్పడం టీడీపీ అధినేత చంద్రబాబు నుంచి ఒంటపట్టించుకున్న ఆ పార్టీ నేతలు పశ్చిమ నియోజకవర్గంలోనూ ‘కమ్మ’ని మాటలతో మాయ చేశారు. కాపు సామాజిక నేతల సమావేశం అని చెప్పి మోసం చేశారు. వంగవీటి మోహనరంగ కుమారుడు వంగవీటి రాధ వస్తున్నారని ప్రచారం చేయడంతో ఆ సామాజిక నేతలంతా పార్టీలకతీతంగా హాజరయ్యారు. కట్ చేస్తే..ఆ ప్రాంగణంలో పచ్చ చొక్కాల నేతలే వేదికపై ఆశీనులయ్యారు. తెరవెనుక టీడీపీ ఎమ్మెల్యే గణబాబు చేసిన ఈ ఘనకార్యంపై కాపు సామాజిక నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ ఆధ్వర్యంలో కాపు సమావేశం అంటే నచ్చినవాళ్లు వెళతారు..నచ్చని వెళ్లరని, అలాకాకుండా కేవలం కాపు సమావేశం అని చెప్పి తమను మోసం చేసం చేయడం తగదంటూ చాలా మంది సమావేశం నుంచి వెనుదిరిగారు. వంగవీటి రాధ వచ్చేసరికే చాలా మంది సమావేశం నుంచి వెళ్లిపోయారు. ఇదే సమావేశానికి వైఎస్సార్‌సీపీ 40వ వార్డు కార్పొరేటర్ గండుపు నాగేశ్వరరావు కూడా హాజరయ్యారు. టీడీపీ నేతల చీప్ ట్రిక్స్‌పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ సభలకు, ప్రచారాలను జనం రాకపోవడం, గణబాబుకు ఓటమి భయం పట్టుకోవడంతో కాపు సామాజిక వర్గం పేరుతో మోసానికి పాల్పడడం తగదని హెచ్చరించారు. ఇలా కులాల మధ్య చిచ్చుపెట్టే టీడీపీ తీరును అన్ని వర్గాల ప్రజలు గమనిస్తున్నారని, ఈ ఎన్నికల్లో టీడీపీకి గట్టిగా బుద్ధి చెప్పాలని గుండపు నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.

పారిశ్రామిక ప్రాంతంలో విస్తృత ప్రచారం



మల్కాపురం వద్ద జరిగిన ప్రచారంలో పాల్గొన్న భోగవల్లి నాగభూషణం తదితరులు



జనతాకాలనీ చర్చిలో ఆనంద్‌కుమార్ గెలుపు కోరుతూ ప్రార్థన చేస్తున్న పిల్లా రమాకుమారి



60వ వార్డులో జరిగిన ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ పి.వి.సురేష్ తదితరులు

మల్కాపురం : వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ గెలుపు కోరుతూ వివిధ ప్రాంతాల్లో ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. 58,59,61వ వార్డుల పరిధిలలో పలు ప్రాంతాల్లోని చర్చిల్లో ఆడారి ఆనంద్‌కుమార్ గెలవాలని వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రార్ధనలు నిర్వహించారు. యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి పాల్గొని ఆనంద్‌కుమార్‌ను గెలిపించాలని ప్రార్థించారు. కార్యక్రమంలో 61వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ, 61,58వ వార్డుల పార్టీ వార్డుల అధ్యక్షులు జీ.వి.ఎస్.ఎన్.రాజు, దాట్ల శ్రీనివాస్‌రాజు తదితరులు పాల్గొన్నారు. 60వ వార్డు ఇందిరాకాలనీ, జవహర్‌నగర్, శ్రీహరిపురం ప్రాంతాల్లో జరిగిన డోర్ టూ డోర్ ప్రచార కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ పి.వి.సురేష్, క్లస్టర్ అధ్యక్షుడు అంగ రామ్‌ప్రసాద్, వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు అనీల్‌కుమార్, గృహసారథులు, సచివాలయాల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు. 61వ వార్డు మల్కాపురం, నగరాలవీధి, పల్లివీధి ప్రాంతాల్లో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పార్టీ జేసీఎస్ కన్వీనర్ భోగవల్లి నాగభూషణం పాల్గొని ఆడారి ఆనంద్‌కుమార్ గెలుపు కోరుతూ ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించి..



పాత గోపాలపట్నంలో స్థానికులతో మాట్లాడుతున్న బెహరా భాస్కరరావు

గోపాలపట్నం: జీవీఎంసీ 91 వార్డు పాత గోపాలపట్నంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బెహరా భాస్కరరావు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌ను, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీని గెలిపించాలని అభ్యర్థించారు. టీడీపీ ఎమ్మెల్యే గణబాబుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని, గెలిచిన తరువాత నియోజకవర్గాన్ని ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్తగా ఆడారి ఆనంద్‌కుమార్ బాధ్యతలు చేపట్టిన తరువాత నియోజకవర్గంలో కోట్లాదిరూపాయలతో అభివృద్ధి చేశారన్నారు. అటువంటి వ్యక్తిని గెలిపించుకుంటే భవిష్యత్తు బాగుంటుందన్నారు. కార్యక్రమంలో 92వ వార్డు అధ్యక్షుడు అప్పలస్వామి నాయుడు, బూత్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

21న దుర్గాలమ్మ అమ్మవారి పండగ



దుర్గాలమ్మ, బంగారమ్మ అమ్మవార్లు

విశాఖ విద్య: జీవీఎంసీ 90వ వార్డు బుచ్చిరాజుపాలెం శ్రీదుర్గాలమ్మ అమ్మవారి పండుగ ఈ నెల 21న నిర్వహించనున్నట్లు త్రివేణి గ్రామాభ్యుదయ సంఘం సభ్యులు ఆదివారం వెల్లడించారు. వేడుకలో భాగంగా ఈ నెల 12న అమ్మవారి పండుగ చాటింపు ఉంటుందన్నారు. 20న అమ్మవారి తోలేళ్ల మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పండగ మహోత్సవంలో గ్రామస్తులంతా భాగస్వాములు కావాలని వారు కోరారు.

పశ్చిమలో వైఎస్సార్‌సీపీ గెలుపు ఖాయం



వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో అందజేస్తున్న డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్

విశాఖ విద్య: పశ్చిమ నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ విజయం సాధించాలని, ప్రజల ఆశీస్సులు నిండుగా కావాలని డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, విశాఖమార్కెట్ కమిటీ చైర్మన్ అల్లా కృష్ణ అన్నారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఆడారి ఆనంద్ కుమార్, బొత్స ఝాన్సీ విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం సాయంత్రం 52వ వార్డు వుడా లేఅవుట్ కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆడారి ఆనంద్ కుమార్‌ను గెలిపిస్తే నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం కాలనీ వాసులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జియ్యాని శ్రీధర్, అల్లా కృష్ణ మాట్లాడుతూ ఈసారి పశ్చిమ నియోజకవర్గంలో ఆనంద్ కుమార్ గెలవాల్సిన అవసరాన్ని వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ 52వ వార్డు అధ్యక్షుడు జియ్యాని మారుతీ, పార్టీ నాయకులు జియ్యాని విజయ్‌కుమార్, జి. రామకృష్ణ, శ్రీదేవి వర్మ, వుడా లే అవుట్ కాలనీ అసోసియేషన్ కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకి కళింగ సామాజిక వర్గం మద్దతు



బొత్స ఝాన్సీని, ఆడారి ఆనంద్ కుమార్‌ను సత్కరిస్తున్న కళింగ సామాజిక వర్గం నేతలు

గోపాలపట్నం: జీవీఎంసీ 98వ వార్డు పరిధిలో ఉన్న కళింగ సామాజిక వర్గాలతో ఆదివారం సాయంత్రం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీకి మద్దతు ఇస్తున్నట్టు ఈ ప్రాంతంలో ఉన్న కళింగ సామాజిక వర్గం నేతలు తెలిపారు. బొత్స ఝాన్సీని, ఆడారి ఆనంద్ కుమార్‌ను గెలిపించుకుంటామని తెలిపారు. పశ్చిమ ఎన్నికల పరిశీలకురాలు పేడాడ రమణి కుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వీఎంఆర్‌డీఏ చైర్మన్ సనపల చంద్రమౌళి, బెహరా భాస్కరరావు, దొడ్డి కిరణ్, కళింగ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సేవా ప్రాజెక్టులకు నిధులు మంజూరు

డాబాగార్డెన్స్ : రోటరీ ఇంటర్నేషనల్ మానవతా సేవా ప్రాజెక్టుల అమలుకు నిధులు మంజూరు చేస్తుందని, అలాగే ప్రపంచంలోని పర్యావరణ అసమతుల్యతను తగ్గించడానికి పర్యావరణ ప్రాజెక్టులు కూడా చేపట్టిందని క్లబ్ జిల్లా గవర్నర్ ఎలెక్ట్ చెప్పారు. నగరంలోని ఓ హోటల్లో ఆదివారం రోటరీ జిల్లా సహాయ నిధి సదస్సు నిర్వహించారు.

పేదలకు అండగా జగన్ ప్రభుత్వం



40వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు



62వ వార్డులో ఓటర్లకు మేనిఫెస్టోను వివరిస్తున్న వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు



63వ వార్డులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ రామ్మోహనరెడ్డి

సింథియా : నియోజకవర్గంలోని పలు వార్డులో వైఎస్సార్‌సీపీ నేతలు ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. పేదలకు మేలు చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మళ్లీ బలపరచాలని ఓటర్లను అభ్యర్థించారు. 40వ వార్డు ఏకేసీకాలనీలో కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంట జగనే కావాలి..జగనే రావాలని ప్రజలు అంటున్నారని తెలిపారు.

62వ వార్డులో..

జీవీఎంసీ 62వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు బల్ల లక్ష్మణరావు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. దుర్గానగర్‌లోని పోలింగ్‌బూత్ నంబర్ 147 పరిధిలో గడప గడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరించారు. ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు దరిమిరెడ్డి శ్రీనివాసరావు, చిన్నారావు, నక్కా సూర్యనారాయణ, శ్రీనివాసరావు, గణపతి, వీ.శ్రీనివాసరావు, గృహసారథులు, ఆయా పోలింగ్ బూత్‌ల సభ్యులు పాల్గొన్నారు.

63వ వార్డులో..

జీవీఎంసీ 63వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ పిలక రామ్మోహనరెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమం దృష్టిలో పెట్టుకుని ప్రతి ఓటేయాలని కోరారు. కూటమి మేనిఫెస్టో మోసపూరితమని, అసలు పట్టించుకోనవసరం లేదన్నారు. అందరికీ అందుబాటులో ఉండే వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే ఆడారి ఆనంద్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వార్డు నాయకులు సూరాడ పెంటారావు, బోని ఈశ్వరరావు, అదపాక అప్పారావు, అనిల్, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

అండగా ఉండండి..ఆశీర్వదించండి



ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న క్రైస్తవ కుటుంబ సభ్యులు



మాట్లాడుతున్న రమాకుమారి

- డిప్యూటీ మేయర్ శ్రీధర్, యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి
- క్రైస్తవ కుటుంబాలతో ఆత్మీయ సమావేశం

విశాఖ విద్య: పశ్చిమ నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ నుంచి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న ఆడారి ఆనంద్ కుమార్, బొత్స ఝాన్సీలను గెలిపించాలని డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, యలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ పీలా రమాకుమారి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్ఏడీ యూసీసీ క్రైస్తవ సంఘం సభ్యులతో ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముందుగా చర్చిలో క్రైస్తవ కుటుంబాలతో కలిసి ప్రజలంతా సంతోషంగా ఉండాలని ప్రార్థనలు చేశారు. ఎన్ఏడీ ప్రాంతంలోని క్రైస్తవ కుటుంబాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రమాకుమారి, జియ్యాని శ్రీధర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆశీస్సులతో పోటీ చేస్తున్న బొత్స ఝాన్సీని, ఆడారి ఆనంద్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అందరికీ మేలు చేసే మనస్తత్వం గల ఆనంద్‌కుమార్‌ను మీ బిడ్డలా ఆశీర్వదించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా ఆపదలో ఉన్నవారిని ఆదుకున్న గొప్ప మనసున్న నేత ఆడారి ఆనంద్‌కుమార్ అని, ఆయనను అందరూ ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. అలాగే పశ్చిమ నియోజకవర్గంలో పుట్టి, ఇక్కడే విద్యనభ్యసించిన ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీకి మీ ఆశీస్సులు అందజేయాలన్నారు. కార్యక్రమంలో విశాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లా కృష్ణ , వైఎస్సార్ సీపీ 52వ వార్డు అధ్యక్షుడు జియ్యాని మారుతీ , క్రైస్తవ సంఘాల పెద్దలు పాల్గొన్నారు.

చర్చిలో ఆడారి ఆనంద్ ప్రార్థనలు



ఆనంద్‌కుమార్‌ను ఆశీర్వదిస్తూ ప్రార్థన చేస్తున్న సంఘ కాపరి ఏంజిల్ బ్లెస్సీ

గోపాలపట్నం: జీవీఎంసీ 91వ వార్డు జయప్రకాష్‌నగర్ ఎరుసలెం ప్రార్థనా మందిరంలో పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనందకుమార్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చి పెద్దల ఆహ్వానం మేరకు ఆయన ఆదివారం ప్రార్థనలో పాల్గొన్నారు. వచ్చే ఎన్నికల్లో మీరంతా తనను గెలిపించాలని ఆడారి కోరారు. ప్రార్థనా మందిరం సంఘ కాపరి సిస్టర్ ఏంజిల్ బ్లెస్సీ ఆయనను ఆశీర్వదించారు.

స్వతంత్ర అభ్యర్థి ప్రచారం



సింథియా: పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి పెదిరెడ్ల నానాజీ ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం 62వ వార్డులో ఆయన ప్రచారం నిర్వహించారు.